కథానాయకత్వం

డబ్బు వుంటే సరి

...తెస్తూనే వుంది, నాన్న ఒక్కడు... అంటి అడుగుల చప్పుడు... ఇట్లోకి వచ్చేముందు, ... కాంక్రీటు తుపుక్కున ఉమిసే... మరెవరికీ లేదు.

తండ్రి సాంకేతికాలకు, పిల్లలకు, ... వర్తించే సూర్యనారాయణ ... చేతిలో పుస్తకాన్ని బల్ల ... పడేసి, క్షణంలో సిగరెట్లు - అగ్గి ... అల్మారాలో దాచేసి, బాగ్రత్తగా ... సిగరెట్టుపాడి ... తో ... పుకుని, నాన్న వొచ్చేదోవలో నిటారు... నిర్మాయంగా, నిలబడతాడు.

రోజూ ఎవరో ఒకరు ఇట్లా నిలబట్టం ... పెల్లపాదికీ అలవాటైపోయింది.

సుబ్బరామయ్యగారు సరసరా ఇం... వొచ్చి పర్టంతోటే గబగబా చెప్పలు విడు... తారు, అని వేల తాకిడికి గడపకి కొట్టు... గోలచేస్తాయి.

మొదట కళ్లజోడుతీసి పంచిలో పెడ... కారు. తర్వాత చొక్కా గుండీలు విప్పు... పంటూ, మరోచేత్తో పుత్తరీయం వొం... కికి తగిలించేస్తాడు, బనీను జేబునుంచి ... కాశం చెమ్మలుతీసి-"డరేయ్‌సూరీ, ఇంద-... పేల్నుటూకుస్తాపెలు తియ్యి" అంటారు.

సుబ్బరామయ్యగారు కాళ్లూ-చేతులు ... కడుక్కునివచ్చి, తువ్వాలు పెట్టి పుర్ర... ముగా తుడుచుకుని, ఈ జీ చైర్ లో ... కూర్చుంటారు:

"పేపెలు కన్పించిందా ఆ ఐతే మొన్న ... వచ్చిన నోటీసు వుండాలి చూడు. జవాబు ... రాత్రి ఫీడా వొదిలిపోతుంది."

"నోటీసులేదే" జవాబుగా సూర్యం.

"ఏమైపోతుంది, రెండు రోజుల్లోనే."

సూర్యం నిర్విణ్ణంగా నిలబడ్డాడు, ఒక ... కక్కటి ఒదిగి. ఆయనగూడా వెదికి, కన... పడక, విసిగి.

"ఐతే గాలికి ఎగిరిపోతుందా ఏమిటి? ... ఈ కాంపలో కాగితం, కలం బ్రతక... నిస్తారా!"

"ఎక్కడి కక్కడ నాశనం."

"నేనేం చేశాను?"

"ఏం చెయ్యడం చేతగాకపోయినా, కోపం ఒకటి ఏడ్చింది - మొఖానికి."

"ఏమేవ్?"

"ఇంకా వంటకాలేదని వంటింట్లోంచి జవాబు.

సూర్యనారాయణ వంటింట్లోకి విసు... గాపల్లి, "ఊళ్లోవాళ్లమీద కోపం, ... ఇంట్లో చూపిస్తాడేం ఈయన?" తల్లితో ... పిర్యాదు చేస్తాడు.

"పొద్దున్న కాఫీకూడా తాగలేదు, కాన్నా—తమ్ముడు.

తల్లి అంటుంది: "పాతికేళ్ళనుండి చూస్తున్నాగా, ఇదేవరస. అయ్యో, పిల్లలు ఎదిగారే, పెద్దవాళ్లౌతున్నారే, వాళ్లు మనస్సు నొచ్చుకుంటారేమో అనైనాలేదు. ఇదేవరస! ఒక మాటా, మంచీ, ఒక నేర్పూ ఉంటేగా!"

"ఏమోను. చెప్పి తీపరి."

సూర్యంతల్లి. "నేనేం చేశాన్రా, నాయనా" అని దూసిడుగా, భర్త అడుగుతున్న చోటు ... ల్లి, "ఎందుకండీ-ఒట్టి పుణ్యానికే అట్లా ... మండిపడతారూ? ఐనా—ఎవరి పనులు వాళ్లు ... చూసుకోవాలిగాని-మీ కాగితాలు కన... పడకపోతే నాదేం చేస్తాడు." అడుగు... తుంది సుబ్బరామయ్యగార్ని

ఆయన మళ్లీ అరుస్తారు: "ప్రతి... దానికీ చెవకేసుకూచ్చే వాణ్ణి ఇంతదూరం తెచ్చావు!" అని.

ఐతే-ఎంతదూరం తెచ్చింది ఎవరికీ తెలియదుగాని; రోజులు అన్నీ అట్లాగే జరుగుతున్నవి.

మరి, సుబ్బరామయ్యగారు చేసేది వ్యాపారం. ఆఫీసర్ల యిళ్లల్లో మాదిరి-పెద్దకాడుక్కి పెద్దగది, చిన్నకాడుక్కి చిన్నగది; ఎవరుమట్టుకు వాళ్లు భోంచేసి, ఎంచక్కా తలలు దువ్వుకుని, ఎవరిబల్ల ముందు వాళ్లు కూచుని-ఒక అరామరా, ఒక ప్రశాంతతా ఎక్కణ్ణుంచి వస్తాయి? చెప్పండి.

ఎవరికి వుండే సాధక బాధ కాలు వాళ్లకుంటాయి గద. ఐనా ప్రపంచపోవాలిగాని, తండ్రిఅంటే మాత్రం ఇట్లాగా. ఇంత మితిమీరి పోతారా, ఏమిటి?

* * *

ఇక రెండుయాడుసెలలకి ఎలక్షన్లు వస్తాయి. సూరివాళ్ళయింటి పేపు అప్పుడే ఆ గాలి వీచడం మొదలైంది.

లోతుకుపొయ్యి చూస్తే, నిజానికి, సుబ్బరామయ్యగారికి ఎలక్షన్లకి నిల్చోవా లనే ఉద్దేశమే లేదు. కానీ, చుట్టూ పరి వేష్టితమయ్యే ప్రభృతసాంఘికులంటారుగా కొందరు. ప్రొద్దు తిరుగుడు చెట్లు. ఉద యం లేచినప్పటినుండీ నీ పని నాపనీ-అందరి పనీ నెత్తిన వేసుకుని చేసేవాళ్లు. వాళ్ళే లేవగొట్టారు సుబ్బరామయ్యగార్ని ఐనా సుబ్బరామయ్యగారికి వూళ్ళోపలుకు బడి లేదంటానికి వీలులేదు. శాసిద్దారు దగ్గర్నుంచి, కలెక్టరు దగ్గర్నుంచి ప్రొద్దుర లేస్తే అసుపదగ్గరకు పోవాలిగద! ఆయన వాళ్ళదగ్గరకు పోవాలిగద!

ముక్కూ మొఖం ఎరగని వాళ్ళు కూడా తనను ఎందుకు నమస్కారం పెడ తారో, ఎందువల్ల ఇంత వినయం ప్రదర్శి స్తారో, ఈ విషయం సూరిక్కూడా తెలుసు.

* * *

ఇంకరాత్రి-పగలూ అనేతేడాలేకుండా ఇల్లు మేలుకునే వుంటుంది.

చూడబోతే, ఎలక్షన్లు ఈ యింటికే వచ్చి నట్టుంది. కాన్వాసు నవ్వుతుంది, పల్లు వలా. మరి కాన్వాసు బీరాలు తీస్తుంది. డబ్బు మోగిస్తుంది. ఔను, డబ్బు మాట్లాడుతుంది. చేస్తుంది.

అది ఎట్లావచ్చి ఎట్లా పోతుందో, అదెవరి డబ్బో, ఆవిషయం సూరి క్కూడా తెలుసు.

ఇంటినిండా జనం మూగివున్నారు. వచ్చేవాళ్లకి పొయ్యేవాళ్లకి సందులేదు. ఎవరు వస్తున్నారో, ఎవరు ఎవరిపేరు చెప్తుపని ఇక్కడ మకాం పెడు తున్నారో; ఎవరెవరు తినిపోతున్నారో, ఆ సంగతికూడా ఎవరికీ తెలియదు.

ఏది ఎట్లావున్నా-సూరి ఈ జనం తోటి బేజారుపోతున్నాడు. ఔను మరి, విశ్రాంతి ఏది?

వీధులసంగతి కూడా ఇట్లాగే వుంది. ఇంక వీధులనిండా ప్రచారం, బహుళ జనసంచారం, కోలాహలం, చిన్నకార్లు; గోడలనిండా ఎర్రటిమాటలు, పచ్చటి మాటలు, అర్థరహితమైన సమాచారాలు.

వీధుల్లో కవాతులు, బ్రద్దలయ్యే గలా టాలు, పళ్లనుంచీ, కళ్ళనుంచీ పెదవులనుంచీ, రక్తం స్రవించి, మెల్లగా నులివెచ్చగా, బిరుసైన గడ్డం ముడిలో, వర్తులాకారంగా నల్లటిచారలు కట్టాలి మరి. పోయిన ఎలక్షన్లో కిష్టయ్యాపంతులు గారిని చూశాం, మనం ఓ, ఒక టా, డబ్బువుంటేసరి, ఒకొక్క ఓటు, ఒకొక్క పెద్దపులి తలకాయ కాగితంలో, గాలికి రెపరెపలాడుతూ, జట్కాలమీద వచ్చి, లారీలమీదవచ్చి, మిరిమిట్లు గొల్పుతూ ఏదో ఒక పెట్టెలో వెయ్యాల్సుంటుంది.

ఇవన్నీ సూరిక్కూడా తెల్సు.

సూర్యానికి వాళ్ళయింటి పేపు వెళ్ళా లంటే భయం వస్తున్నది. ఎందుకని అడు గుతారు మీరు, అదే చెప్పుకొస్తున్నాను.

ఎవరైనా బాటసారి, ఒక్కసారి ఈ గృహంలో కాలుపెట్టటం గనక జరిగితే విస్తుపోయి చూస్తాడు. ఇది ఇల్లు లాలేదు. ఇల్లూ ఒక బజారే, అంటున్నాడు, సూర్యం. ఈమాటబాటసారి అంటాడు.

కానీ, ఈ ఎలక్షన్లకి అలవాటైన నువ్వూ—నేనూ గప్‌చుప్ సంబాళ బుడ్డీ ఐపోతాం.

ఇంట్లోకి అడుగుపెట్టగానే, క్రొత్తవాడైన బాటసారి కొన్ని గదుల్లో నిద్రపొయ్యే వాళ్ళని, మైకంతో పడిపుండి నిద్రగా మారిపొయ్యేవాళ్ళని చూస్తాడు.

మరికొన్ని గదులకి హోటలు కళ పడు తుంది, నిత్యం విందులు. ఎలక్షన్లకి ఆహార విహారాలు. కుర్చీలమీద కూర్చున్నవాళ్లని అనునయిస్తూ, బల్లలమీద వొరిగిపొయ్యే గళ్ల గ్లాసులు. నల్లటిపానీయాలతో కొన్ని, తెల్లటి పానీయాలతో పొంగిపార్లేవి మరి కొన్ని. డ్రిల్లుచేసే ఇన్సేటు జాకీలు. జలజలరాలే డబ్బులు, "డ్రింకుకావాలి" అనికూడా విన్పిస్తుంది ఇక్కడ.

ఇక్కడ దుకాణాలు క్లబ్బులు కన్పిం చవు. వీధికూడా కన్పించదు. ఇది అంతిమ క్షణాల్లో, మరణం పంచనపడివున్న నాగ రికత. దీని వొంటిమీదా జలజలరాలి పడే చెదలు. అపథ్యాహారాలు. ఇక్కడ నాగరి కత ఇట్టిరోగాలూ కన్పిస్తుంది. ఈ ఇంట్లోకి ఏ అడ్డూ లేకుండా టాక్సీలుకూడా నడుస్తవికదా. ఇంక వీధికి ఈ ఇంటికి తేడా ఎక్కడ వుందో మీ కే చెప్పాల్సి వుంటుంది. కానీ ఒకమనవి. లోగిలిలోని మరీలో భాగా నికి వెళ్లకండి. లోపలిసంగతుల్ని నేను చెప్ప లేను. అసలు నేప్పాలని లేదూనాకు. విడ మర్చడంకంటే ఎప్పుడూ దాచిపెట్టడం అలవాటు నాకు.

ఇక్కడ ప్రశాంతతగానీ, సూర్యనారా యణ కోరుతున్న శాంతిగాని ఎటు గాలించినా, ఇంట్లో ఏమూల చూసినా కన్పించదు.

ఇల్లు ఇట్లా జరిగిపోతూనే వుంది. అంతేగాని, పక్కకి నవ్వు తిండిస్తున్నావా అనిగాని, ఇదుగో ఐవ్వాళ చాకలిరాలేదే అనిగాని సూర్యం బాగోగులు విచారించే వాళ్లేలేరు. అందుకే సూర్యం కూడా ఇంట్లో ఏ విషయమూ తనకు పట్టనట్టు వూరుకుంది. అయినా వందమంది వుండే ఇంట్లో శాంతి ఎట్లా వుంటుంది?

నిజమే, సూర్యనారాయణకు యిష్టం లేకపోయినా వయస్సు పెరుగుతుంది గడ్డం మాస్తుంది. ముఖం ఎర్రగా గట్టిపడుతుంది, ఒళ్లు బరువు తేలుతుంది.

అయితే ఇక సూర్యనారాయణ ఈ చిన్నచిన్న చొక్కాలూ బ్రౌజర్లూ వద్ద లేసి, పంచా, కోటు, వుత్తరీయం, అదీ మోటనిస్తే; కనీసం సూటైనా వేసు కుని శాసిద్దారు దగ్గరకు, కలెక్టరుదగ్గరకు, భాగస్తులదగ్గరకు పరిగెట్టాలి కాబోలు. అడ్డమైనవాళ్లందరికీ నమస్కారాలు పెట్టాల్సి వుంటుంది. ఔనా? అందుకే-ఈ జీవితం నచ్చలేదు సూర్యానికి.

ఐతే పెద్దవాళ్లు సంపాయించింది ఇంత వుండికదా అని తింటూకూచోడం కూడా పరిపడలేదు సూర్యానికి.

అసలు ఈ వ్యాపారాలు, ఈ లావా దేవీలకి సరిపడే పైజంకాదు తనది. అసలు- అక్కడేవచ్చింది, చిక్కుమరి.

సూరి ఆలోచించుకున్నాడు. ఐనా చూస్తూనేవున్నాడు, నాన్నలో మార్పే మైనా వస్తుందేమోనని. ఇప్పటికైనా తనని అర్థంచేసుకుంటాడేమోనని. అబ్బే ఆ పద్ధతేలేదు. అందర్నీ కసరడమే అంద ర్నీ తిట్టడమే. ఈ ఇంటా ఒంటా "అ" పద్ధతే లేదు. ఏరోజు కారోజు పరిపెట్టు కు పోవాల్సిందే. పొన్నటికి పొన్న అమ్మసంగతికూడా తెల్సిపోయింది. నిజానికి తను ఈ ఇంట్లో పుట్టి, ఇరవయ్యేళ్లు పెరిగినా అమ్మా నాన్నా వాళ్లమనస్తత్వాలు సరిగ్గా తెలుసుకోనే లేకపోయాడు.

ఎవరూ ఒక్కగా నొక్కక్షణమైనా ప్రేమతో పిలచి మాట్లాడి ఎరగరు. సూరి నుండి ప్రేమకోసం దహించుకు పోతు న్నది.

డబ్బుకొస్తుందనేగాని — నెలకి పాతిక రోజులు ప్రయాణాల్తో, వ్యాపారాల్తో, పతనుతిమాతూ నాన్న ఏం సుఖం అనుభ విస్తున్నాడో ఎవరికీ తెలియదు.

ఐతే తనకొకదారి అనేదిలేకుండా జీవితమంతా ఉత్తరాలు వ్రాయడం, ఫైళ్ళు పర్దడమేనా తనపని?—

సూరి మళ్ళీ ఆలోచించుకున్నాడు ఆలోచన్లని పరిచేస్తున్నాడు. సూరి నిర్ణ యించాడు, ఆలోచనని. తనకు స్వేచ్ఛ లేదు, అని.

తళతళ మెరిసి పడే మాటలు తప్ప, తనసుండె లోతేవికీలేదిక్కడ, అసలు ఇక్కడ ఏవీ 'కలగవు'.

ఈ బస్తీ, కోడి పంసారంలా ఎరుగూ బొదుగూలేని ఈ యిల్లూ— ఈ జీవితం తోటి విసుగెత్తిపోయాడు సూరి.

జాగర్తగా పునరాలోచించాడు సూరి. సుబ్బరామయ్యగారు ఒక్క జాడైనా తనమీద వాత్సల్యత ఎందుకు చూపరో సూరికి తెల్సిరావడం లేదు. వెగటది తెలి కపోవడంకాదు ఏమిటో మరి తెలీడం లేదనే అనుకోవాలి. ఆయన మనస్సులో ప్రేమ లేదనికాదు ప్రేమించడం తెలియ దని...?

ఐతే తనకీ, తనయింటికీ, తనప్రేమకీ, తన తండ్రికీ యీ యెడబాటు కల్గిస్తున్న దెవరు? డబ్బు-ఔను, డబ్బు. మనిషికీమని షికీ దూరాల్ని నిర్ణయిస్తుంది. గర్వాన్నీ, విషాదాన్నీ ప్రదర్శిస్తుంది.

డబ్బు పెరిగేకొద్దీ మానవత్వం నశిస్తు న్నదేమిటి?

సూర్యం ఆలోచనా పంక్తిమీద, శక్తి పంక్తిమీద, నోటిమీద కొట్టింది ఎదో అజ్ఞాత హస్తమొకటి.

నిజమే, ఆయన యిష్టం ఆయన్దేగాని, సుబ్బరామయ్యగారు జేవు డు చెప్పినా వినడు. ఆయన వస్తుతా మనిషే. అంతే. చాలా పట్టుదల.

ఇంటెల్లపాదికీ యింత గర్వమెందుకో సూర్యానికి తెలియటంలేదు. ఈజీవితంమీద విసుగెత్తి పోతున్నది. ఈ యింట్లో యింక క్షణంవుండలేదు. తను పుట్టి పెరిగిన యిల్లే తనకు శత్రువైకూచుంది. జీవితం దుస్సహ మైపోతోంది. గాలి పీల్చడానికూడా భయం కల్గుకుంది. సూరి ఆలోచనా సం పుటి సంగతి: పైచదువుకి పట్నంవెళ్ళాలి తర్వాత, అవును, డిగ్రీ పంపాయించిన తర్వాత మంచి వుద్యోగం చూచు కుని విడిగా అందరికీ విడిగా, దూరంగా జేగిరంగా అందరికీ దూరదూరంగా వుండి పోవాలి. అంతేగాని వందమంది వుండే ఇంట్లో వుండలేదు తను.

మంచిఇల్లు, మంచి వుద్యోగం., మాట్లాడే పుస్తకాలు. మంచిలోకం... సూరిపునరాలోచించుకున్నాడు.

ప్రాంతీయ సైన్యంలో క్రొత్తగా చేరిన యంకుమ రైఫిల్ ఉపయోగించడం నేర్చుకొనే దృశ్యం.

సంపాదకలేఖలు

టపా సౌకర్యాలు

అయ్యా,

మదరాసు మెయిలు రాజమండ్రివచ్చాక ఆ టపాతీసుకొని ఒక పోస్టల్ బస్సు అక్కడ బయలుదేరి కోటిపల్లి మీదుగా అమలాపురం, రాజోలు తాలూకాలకు టపాలు పంపించి వేయుట మామూలు. ప్రస్తుతము మెయిలు ఆలస్యముగా వచ్చు చుండుటవలన పోస్టల్ బస్సు అదిరాక ముందే బయలుదేరి వచ్చుచున్నది. అందు వలన రాజమండ్రి యివతల లక్షలాది ప్రజ లునివసించు తాలూకాల ప్రజలకు టపాలు సరిగా చేరుటలేదు.

ఈవిషయము పోస్టల్ అధికారులు గుర్తించి మెయిలువచ్చేవరకు టపా బస్సు బయలుదేరకుండా చేయించి, టపా ఏరో జుదారోజు గ్రామాలకు చేరే యేర్పాటు చేస్తారని ఆశిస్తున్నాను. బస్సు కాంచేము ఆలస్యముగా వచ్చినప్పటికి మెయిలుబస్సు వచ్చు పర్యంతము, లోకల్‌గా వున్నగ్రా మములకు టపాలుపంపించకుండా ఉండే లా సబ్ పోస్టాఫీసు వారలకుకూడా పోస్ట ల్ అధికారులు చెప్పవలసివుంది. ఇట్లు,

కొరపెల్లి ఉదయ భాస్కర రామమూర్తి.

* * *

పోస్టాఫీసులకు ఆదివారము సెలవుదినము

అయ్యా,

యీనెల 7 వ తేదీనుంచి పోస్టాఫీసు లకు ప్రతిఆదివారము పూర్తి సెలవుదినము అంటూ ఒకటివచ్చినది. దీనివలన బ్రాంచి పోస్టుమాస్టర్లకు; మెయిల్ రన్నర్లకు పనితప్పలేదు. యథాప్రకారము బ్రాంచి పోస్టుమాస్టర్లు ఖాళీ సంచులకు సీళ్ళు వేసి కట్టవలసిందేనన్నారు. మెయిలు రన్నర్లు సంచులను మామూలుగా తీసుక వెళ్ళవల సిందేనన్నారు. ఇది పూర్తి సెలవుదినము కానేరదు. కాబట్టి తంతి తపాలా శాఖ వారు యీ పద్ధతినికూడా వీలైనంత త్వర లో మార్పు చేయగలరని ఆశించు చున్నాను. ఇట్లు,

ఒక బ్రాంచి పోస్టుమాస్టరు.

* * *

ఎక్స్‌ప్రెస్ డెలివరీ లేబిల్

అయ్యా,

ఇప్పుడు తపాల శాఖవారు "ఎక్స్ ప్రెస్ డెలివరీ" లేబిల్‌కు తెల్లని కాగితముపై ఎర్రని అక్షరములతో అచ్చొ త్తించి ఈన్నారు. "ఏర్‌మెయిల్, లోకల్" లేబిల్స్‌మాదిరి బాగుగా కన బడేటట్లు ఎర్రని కాగితముపై తెల్లని లేక నల్లని అక్షరములతో "ఎక్స్‌ప్రెస్ డెలి వరి" అని అచ్చొత్తించి పల్లె చేసిన పార్టర్లకు చాల అనుకూలముగా ఉండును.

సి. కేశవయ్యనాయుడు, చంద్రగిరి.

* * *

బస్సులలో ఓవర్‌లోడు

అయ్యా,

కొన్నాళ్ళకు పూర్వం బస్సులలో ఓవర్‌లోడు అనేమాట లేకపోవటం చూచి సంతోషించాను. కాని అదేమిటో గాని ఇటీవల విపరీతంగాఉంది. ఈ రోజు ఉదయం నేను సుమారు 6.45 గంటలకు కొలకలూరుదగ్గర బస్సులో ఎక్కాను. నేను ఎక్కేసరికి ఒకటి, రెండు సీట్లు మాత్రమే ఉన్నాయి. తరువాత బస్సు కదిలి ఖాజీపేట వచ్చింది. అప్పట సుమారు 6 గురు ప్యాసంజర్లను ఎక్కిం చారు. అప్పటికి రెన్నుప్రకారం ఓవర్ లోడు అయింది. అక్కడనుంచి గోడ్డు పాడుగునా కండక్టరు ప్యాసంజర్లను ఎక్కిస్తూనే యున్నాడు. ఉప్పలపాడు వచ్చేలోపల 20 మందిని ఎక్కించాడు.

వీరుగాక, ఉప్పలపాడులో సుమారు 20 మంది ప్రయాణీకులు కాచుకొని యున్నారు. వీళ్ళందరిని బస్సులో కుక్కారు. అంతట బస్సు బయలుదేరింది త్రోవలో తక్కెళ్లపాడుదగ్గర ఇంకా వలుగురైదుగురిని ఎక్కించుకొని సరాసరి పాతగుంటూరులోని పోలీసు స్టేషను ప్రక్కన ఎవరైనా చెక్కింగుచేస్తారేమో నని భయములేకుండా గుంటూరులోని బస్సుస్టాండులో దాచివేశారు. ఇంత నిర్భ యంగా యెక్కించడం, ఇదివరకుపల ఊరిబయట కూడా ఓవర్‌లోడైనవారిని దాచకుండా పట్టణములోనికి తీసుకొని రావటంచూస్తే ఆశ్చర్యంవేసింది.

అప్పటికి ఊరుకోలేక ఒకటి, రెండు సార్లు డ్రైవరుతో ఇదేమి అన్యాయమని గట్టిగా మొరపెట్టాను. డ్రైవరు, నీవు నన్నడగటానికి పనిలేదన్నాడు. కండక్ట రుతో అంటే, "అది, అదంతేత్త" అన్నాడు. ఈ పై విషయాలు నిత్య కృత్యాలుగా జరుగుతున్నాయి. ప్రజలు చాలా ఇబ్బందిపడుతున్నారు గనుక అధి కారులు గ్రహిస్తారనుకుంటాను.

ఇట్లు,

బొడ్డుపల్లి సోమయాజులు, గుంటూరు.

ఖాజీపేట-బాలార్షా రైల్వే మార్గం

అయ్యా, హైద్రాబాదుపై పోలీసుచర్య పూర్వం ఖాజీపేట-బాలార్షా రైల్వే (శాబి సెక్షన్) మార్గ రెండు పాసింజరుబండ్లు నడిచేవి. కొన్ని స్టేషనులలో గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ గూడా నిలబడేది. కాని ప్రస్తుతము ఒక్క పాసింజరు బండిమాత్రమే ఖాజీపేట-బాలార్షాల మధ్య నడుచు చున్నది గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ ఏదోఒకటి రెండు స్టేషనులతప్ప (అది కూడానీటికొరకు) మిగతా స్టేషనులలో ఆగుట లేదు. ఆ ఒక్క పాసింజరైనను సరియైన వేళకురాదు. వచ్చినాకూడా తగినన్ని పెట్టె లుండవు. ఖాజీపేట-బాలార్షాల మధ్య యెన్నో పెద్ద ఫ్యాక్టరీలున్నవి. యెన్నో వేలమంది కార్మికులు పైకార్మాగారాలలో పని చేయుచున్నారు. జమ్మికుంట, పెద్దపల్లి మంచిర్యాల మున్నగు పెద్ద వ్యాపారకేంద్ర ములున్నవి. ఇవ్వటికు బయట ప్రాంతాలవా రు, ఎంతోమందో వ్యాపారములు నడుపుతుం టారు. నిర్మల్, చెన్నూరు, లక్కెట్టుపేట (ఆదిలాబాదు జిల్లా) మున్నగు తాలూకా లలో రైలురాక పోతలేవు. పై అన్ని తాలూకా ప్రజలు మంచిర్యాల రైల్వే స్టేషను ద్వారానే వస్తూ, పోతూంటారు. పైవూళ్లనుండివచ్చు బస్సులుకొడ్డి ఆలస్య మైనపుడే ప్రయాణీకులు ఒకరోజుపూర్తి గా మంచిర్యాలలో యెండలకు యెండి, వర్షములలోతెడిసి, రెండవరోజు బండికి ప్రయాణము చేయవలసిందే!

ఖాజీపేట-బలార్షాల మధ్య యింకొక పాసింజరు బండి కావలెనని, నిర్మూరు కాగజనగరులో గ్రాండ్ ట్రంక్ ఎక్స్ ప్రెస్‌నిలుపవలెనని, నిజాంస్టేట్ రైల్వే అధికారులకు ఎన్నో పర్యాయములు మొరపెట్టుకొన్నను లాభంలేకపోయింది.

ఏప్రిల్ 1వ తేదీనుండి నిజాంస్టేట్ రైల్వే, భారత రైల్వే విలీనీకరణ అయింది కాని ప్రభుత్వము యిప్పుడైనను ఖాజీ పేట-బలార్షాలమధ్య యింకొక పాసింజరు వేయుటకు తగు యేర్పాట్లు చేపెదరని ఆశించుచున్నాను.

ఎం. ఎ. రషీద్ కాగజ్‌నగర్.

* * *

బండ్లు - ప్రమాదాలు

అయ్యా,

బొతుసుడ్లు విక్రయించు 'గోవిందు' అను నడివయసు వ్యక్తి ఈవూళ్ళో రెం డెడ్లబండి మీద బడుబచే మరణించెనని, "ఆంధ్రపత్రిక" ప్రకటించినది. ప్రకటన కెక్కిన ప్రమాదమిది. ఈ వూళ్ళో రెం డెడ్లబండ్లవలనగాని, సుజ్జుల బండ్లవలన గాని, యిట్టి ప్రమాదాలెన్ని జరిగినవో లెక్కలేదు. బండ్లకును, జట్కాలకును బాటుకేవైపున - ఎంతవేగమున బయలిదర లెనో తెలియదు. మితి చీకటిరాత్రులలో, బండ్లకు దీపములుండనియెడల, ప్రమాదా లకు ముఖ్యహేతువను సంగతి, అపరో యెఱుంగవు; కాని పైరులకోతకాలము నందు, వీదసాదలను కూలిజనులెందర్నో, నెత్తిన గింజలమూటలుంచుకొని, రాత్రులు 9 గంటలదాక, మైళ్లకొలది నుండు తమ యూళ్లకు వెళ్లునవసరమున, ఎదురువచ్చు నది బండియో, మనుషులియో, ఏవైపుగా పోవునో తెలియక, వాని కాకున రెండు పొర్లుదండాలుపెట్టి, అవైనము ప్రక్క వారికికూడ తెలియరానిరీతుల్లు ఒడలు పర రించుకొని, నిశ్శబ్దముగ్ దాటుకొనుచుం డుటగలదు. ప్రమాదాలు జరిగిన తరువాత వానిగూర్చి విచారించుటకంటె, అట్టి ప్రమాదాలకు గారణములైనవానిని, ముంద టనే శ్రద్ధతో గనిపెట్టి, తొలగించుట మం చిదని భావిమని. ఇట్లు

ఒక విలేఖరి, ధర్మవరం.

నేటి భారత దేశం

(9-వ పేజీ తరువాయి)

నీతి, కళ్ళీ, దొంగలాభాలు పెరిగిపోయినై. వీటిలో ఎక్కడకొంచెం పట్టిమాసినా అక్కడ, వ్యాపారానికీ రాజకీయానికీ చేతులుకలుస్తున్నట్టు బయట బడుతుంది. ప్రస్తుతనాయకత్వంలోని కొన్నివర్గాల్లో ఈ దుర్శీలతవుంది. ఇది ఆయావ్యక్తుల మన స్తత్వాలమీద ఆధారపడి వుండేదిమాత్రం.

ఈసమాపతనం అన్నిరంగాల్లోనూ, చివరికి విద్యారంగాల్లోకూడావ్యాపించి పోయింది, విద్యార్థుల చదువుపట్ల పన్న గిలి, దేశంలోని వైజ్ఞానికశక్తికూడా నశించిపోతోంది.

మనదుస్థితిఅంతా, మనఅసమర్థతంతా ఏక్షణానికి ఆక్షణం మనకు అర్థమౌతూనే వుంది, దాన్ని కమ్ముకోటానికే, ప్రాచీన భారతి జ్యోతులనీ బండెలనీ గతి చరిత్ర నంతా ఎగవుపెచ్చుకుంటూ, ఈఆలో చనల్ని పూడ్చుకుని, మనకు మనం చాలా ఉత్తమస్థితిలో వున్నట్టు, పైకెక్కలాడా లని చూస్తున్నాం.